ప్రతి అక్షరం ప్రజాహితం

Title code: AP TEL16425.

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)


సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం ఆదివారం 28-4-2024 సంపుటి :1 సంచిక :243 పేజీలు : 4 వెల : 5-00

## రఘురాం రెడ్డి భారీ విజయానికి కృషి

- కార్యకర్తలకు ఖమ్మం మంత్రుల పిలుపు
- పాలేరు, ఖమ్మం నియోజకవర్గ స్థాయి సమావేశం
- పాల్గొన్న మంత్రులు పొంగులేటి, తుమ్మల
- పాలేరు సమావేశానికి హాజరైన మాజీ మంత్రి సంభాని



ఖమ్మం,ఏప్రిల్27 **ఆంధ్రప్రగతి**

ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మతోన్మాద బీజేపీ సర్కారును గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం, టీ సీ వీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని..లోక్‌సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని అన్నారు. - మిగతా 2లో పేజిలో

# ఐదేళ్ల పాలన చరిత్రలో నిలుస్తుంది

- నవరత్నాలతో పేదలకు సంక్షేమం అందించా
- 99శాతం హామీలు అమలు చేసిన ఘనత మాది
- అదే లక్ష్యంతో మరింత మేలు చేసేలా ముందుకు
- పథకాలు కొనసాగిస్తూనే మరిన్ని సంక్షేమాల అమలు
- మేనిఫెస్టో అంటూ పరమపవిత్ర గ్రంధం
- పార్టీ కార్యాలయంలో మేనిఫెస్టో విడుదల చేసిన జగన్

మిగతా 2లో

అమరావతి,ఏప్రిల్27 ఆంధ్రప్రగతి

ఆంధ్రప్రదేశ్‌లో గత 58 నెలల కాలంలో హామీలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా చిరునవ్వుతో ప్రజలకు తోడుగా ఉన్నామని, ఆఖరికి కోవిడ్ లాంటి కష్టకాలంలోనూ సాకులు చెప్పకుండా సంక్షేమం అమలు చేశామని సీఎం జగన్ చెప్పారు. శనివారం ఉదయం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో 2024ను విడుదల చేశారు. మేనిఫెస్టో అంటే






## దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు

**దయనీయంగా బడుగు బలహీనవర్గాల బతుకులు**

**సిఎం జగన్‌కు షర్మిల సంచలన లేఖ**

అమరావతి,ఏప్రిల్27 **ఆంధ్రప్రగతి**

ఆంధ్రప్రదేశ్‌లో దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు విపరీతంగా జరుగుతున్నా చర్యలు లేవని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఘనత వహించిన మీ ఏలుబడిలో బడుగు బలహీనవర్గాల బతుకులు దయనీయంగా మారాయని, జీవన ప్రమాణాలు కూడా అధ్వానంగా ఉన్నాయన్నారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు సంచలన లేఖ రాశారు. ఇదీ నీ పాలన అంటూ జగన్ పాలనా తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో బలహీనవర్గాల జీవన ప్రమాణాలు అత్యంత దారుణంగా ఉన్నాయన్నారు. శనివారం నాడు ఈ మేరకు ఆమె లేఖ రాశారు.

- మిగతా 2లో పేజిలో

## దేశంలో ఉగ్రవాదం తుదముట్టించాలి

- మూడోసారి మోడీనే గెలిపించాలి
-పోరుబందర్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు




## రాయబరేలీ, అమేథీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు..

సీఈసీ భేటీపై ఉత్కంఠ




- నేరాలు, ఘోరాల్లో జగన్‌ది పిహెచ్‌డి
- వైసీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మళ్లీ అరాచకం
- బ్యాండేజి తీయడంతో బండారం బట్టబయలు
- పోలవరంతో పాటు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- విద్యా ఉద్యోగ రంగాలకు పెద్దపీట వేస్తాం
- నెల్లూరు ప్రచారంలో చంద్రబాబు హామీ



# నవరత్నాల పేరుతో నవమోసాలు

నెల్లూరు,ఏప్రిల్27 **ఆంధ్రప్రగతి**

నేరాలు, ఘోరాలు, అరాచకాల్లో సీఎం జగన్ రెడ్డి పీహెచ్డీ చేశారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాష్ట్రంలో దొంగలు పడ్డారని.. మనల్ని మనం కాపాడుకోవాలంటే అందరం కర్రలు చేతపట్టి రోడ్ల మీదకి రావాలని పిలుపునిచ్చారు. రాతియుగం పోవాలి, స్వర్ణయుగం రావాలని చెప్పారు. ఈ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే అభివృద్ధి చేస్తాం.. వైసీపీ అధికారంలోకి వస్తే ఏపీలో మళ్లీ అరాచకం సృష్టిస్తుందని చంద్రబాబు విరుచుకుపడ్డారు. నెల్లూరుపాళెం కూడలిలో 'ప్రజాగళం' భారీ బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ నవరత్నాలు.. నవమోసాలు అయ్యాయని దుయ్యబట్టారు. 'గులకరాయితో హత్యాయత్నం చేశానని నాపై నింద వేశారు. కోడి కత్తి కేసులోనూ ఇలాంటి ఆరోపణలే చేశారు. బ్యాండేజ్ తీయకుండా డ్రామాలు చేద్దామని జగన్ అనుకున్నారు. అందరూ హేళన చేయడంతో ఇవాళ బ్యాండేజ్ తీసేశారు. గాయం కపడిందా?' అని చంద్రబాబు ఎద్దేవా చేశారు. - మిగతా 2లో పేజిలో



## 99 శాతం హామీలను నెరవేర్చిన ఏకైక పార్టీ వైసీపీనే

- పేదవాడి జీవన ప్రమాణాలకు అనుగుణంగా మేనిఫెస్టో
- మంత్రి బొత్స సత్యనారాయణ

విశాఖపట్నం,ఏప్రిల్27**ఆంధ్రప్రగతి**

మేనిఫెస్టోలో ఉన్న 99 శాతం హామీలను నెరవేర్చిన ఏకైక పార్టీ వైసీపీనే అని మంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. దేశ రాజకీయాల్లో ఏ పార్టీ ఇంత పెద్ద మొత్తంలో మేనిఫెస్టోని అమలు చేయలేదన్నారు. చంద్రబాబు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ప్రజలను మోసం చేశారని విరుచుకుపడ్డారు.డ్వాక్రా మహిళలకు కూడా బకాయిలను చెల్లించామన్నారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం సీఎం జగన్ రాజధాని అంశాన్ని మేనిఫెస్టోలో పెట్టారని వివరించారు.ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో అధికార వైసీపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసింది. శనివారం తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆ పార్టీ అధినేత, సీఎం వైఎస్ జగన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారు

- మిగతా 2లో పేజిలో

# నవరత్నాల పేరుతో నవ మోసాలు

(మొదటి పేజీ (తరువాయి)

ఈ సభలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి,

ఎన్డీఏ కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు. నెల్లూరుపాళెం కూడలి జనసంద్రంగా మారింది.కూటమి పార్టీల శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ఆత్మకూరు పసుపుమయంగా మారింది. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రంలో సైకో జగన్, విజయసాయి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి తప్పించి ఎవరూ బాగుపడలేదన్నారు. ఒక నాయకుడికి పరిపాలన దక్షత ఉండాలన్నారు. సంపద సృష్టించాలి.. కానీ ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేయకూడదని హితవు పలికారు. తెలుగు జాతికి, తెలుగువారికి, రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన వ్యక్తి.. ఈ సైకో జగన్ అని విమర్శించారు. జాబు రావాలంటే బాబు రావాలి, గంజాయి ఉండాలంటే జగన్ ఉండాలన్నారు. చంద్రబాబు అంటే ఓ బ్రాండ్ అని చెప్పారు. అభివృద్ధి జరిగితే సంపద పెరుగుతుందన్నారు. సంపద పెరిగితే ఆదాయాలు పెరుగుతాయని.. ఆర్థిక వ్యవస్థలో ఇదో రహస్యమని వివరించారు. జగన్ అస్సలు చదువుకున్నారా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో మన భూములు, ఆస్తులకి రక్షణ లేదన్నారు. బ్రిటీషు కాలం నుంచి వచ్చిన చట్టాలని, రికార్డులని మార్చేశారని



చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో మీరు కొట్టే దెబ్బ అదిరిపోవాలి. సీనియర్ నేత, అనుభవం ఉన్న వ్యక్తి,.. జిల్లాను అభివృద్ధి చేసిన వ్యక్తి ఆనం రామనారాయణరెడ్డి. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి రాజకీయం, డబ్బులు అవసరం లేదు. తాను సంపాదించిన డబ్బు ప్రజల కోసం ఖర్చుపెట్టారు. పోటీకి ఎవరిని పెట్టారో చూశారా? ఆ వ్యక్తిని ఎప్పుడైనా చూశారా? ఏమైనా అభివృద్ధి చేశారా? సోమశిల డ్యాం, కండలేరు డ్యాంని నిర్మించి డెల్టాని సుస్థిరత చేసిన వ్యక్తి ఎన్టీఆర్, టీడీపీ. నెల్లూరు జిల్లాలో బ్రహ్మాండంగా పంటలు పండుతున్నాయంటే, అది ఎన్టీఆర్ పుణ్యం. ఇక్కడో ఎమ్మెల్యే ఉన్నాడు...కరోనా సమయంలో అందరూ ఇళ్లలో ఉంటే... రైతులు కష్టించి పంటలు పండించారు. ధాన్యం అమ్మకాల్లోనూ దోచుకున్నారు. రైతులకు ఏడాదికి రూ.25వేలు ఇస్తాం. వ్యవసాయంలో యాంత్రీకరణ తీసుకొస్తాం. పోలవరంతో పాటు సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. నదులను అనుసంధానం చేస్తాం' అని చంద్రబాబు హామీ ఇచ్చారు. 'ఇవాళ వైసీపీ మేనిఫెస్టో విడుదల చేస్తే, రైతులకు సంబంధించి ఒక్క పథకం లేదు. మద్యపాన నిషేధం చేస్తానని చేశారా?... మద్యం మీదా దోచుకుంటున్నారా? లేదా? మద్యపాన నిషేధం చేసి ఓట్లు అడుగుతానని అన్నాడు. సిగ్గులేకుండా ఓట్లు అడుగుతున్నాడు. మహిళల తాళిబొట్లు తెంచేశాడు. గులకరాయి డ్రామా బయటపడింది.

అందరూ బ్యాండ్లు పెట్టుకుంటున్నారు. గులకరాయితో హత్యాయత్నం చేశారంటారు. కోడికత్తిని గుచ్చారంటారు.కూటమి ప్రభుత్వం రాగానే అంగన్‌వాడీలు, హోంగార్డులు, ఉపాధ్యా యులకు న్యాయం చేస్తామని తెదేపా అధినేత చంద్రబాబు హామీ ఇచ్చారు. సీఎం జగన్ ఇవాళ చేతులెత్తేశారు. వైకాపా మేనిఫెస్టోతో పోలిస్తే.. మా మేనిఫెస్టో సూపర్ సక్సెస్. చంద్రబాబు అంటే అభివృద్ధికి బ్రాండ్. నేరాలు, ఘోరాలు చేయడంలో జగన్ పీహెచ్‌డీ చేశారు. వైకాపా మేనిఫెస్టోలో రైతులకు ఏమీ చెప్పని దుర్మార్గుడు జగన్. తమ మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని అన్నారు. అందులో హామీలను నెరవేర్చారా?మద్య నిషేధం చేస్తానన్న హామీ ఏమైంది? స్వార్థం కోసం మహిళల తాళిబొట్లు తెంపేసిన వ్యక్తి జగన్' అని చంద్రబాబు విమర్శించారు.

## 99 శాతం హామీలను నెరవేర్చిన ఏకైక పార్టీ వైసీపీనే

(మొదటి పేజీ (తరువాయి)

. ఈ మేనిఫెస్టోపై మంత్రి బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. పేద వాడి జీవన ప్రమాణాలకు అనుగుణంగా తమ మేనిఫెస్టో ఉందని అన్నారు. మేనిఫెస్టో భగవద్గీత, బైబిల్, ఖురాన్ అని తమ నాయకుడు జగన్ చెప్పారన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన మేనిఫెస్టోను 99 శాతం అమలు చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడులాగా వారి మేనిఫెస్టో పేరుతో తాము దగా చేయమన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయంపై ఈ ఐదేళ్లు ఫోకస్ పెట్టామని ఉద్ఘాటించారు. వచ్చే ఐదేళ్లు కూడా వాటిపై దృష్టి పెడతామన్నారు. విశాఖపట్నాన్ని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాల నేది సీఎం జగన్ కల అని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోనే రిఫరెండంగా తీసుకుంటున్నామన్నారు. రూ. 25 వేల లోపు జీతం ఉన్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు నవరత్నాలు అందించడం శుభపరిణామమని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.

## రఘురాం రెడ్డి భారీ విజయానికి కృషి

(మొదటి పేజీ (తరువాయి)

నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం, అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలగాంణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగా.. లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో.... కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, పీ సీ సీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణ ణకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నల్లమల వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎం పీ పీ వజ్జా రమ్య, మంగీలాల్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీ పీ ఐ నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, సలాం, జానీ మియా, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, విక్రమ్, జబ్బార్, నవీన్ రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రాయబరేలీ, అమేథీ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

లక్నో : గత కొంత కాలంగా ఉత్తర్‌ప్రదేశ్ రాయబరేలీ, అమేథీ లోక్‌సభ స్థానాల కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ కొనసాగుతూ వస్తోంది. ఈ తరుణంలో ఆ రెండు స్థానాల అభ్యర్థుల్ని ఖరారు చేసేందుకు ఇవాళ కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ భేటీ (సీఈసీ) కానుంది.సీఈసీ సమావేశంలో కాంగ్రెస్ కంచుకోట రాయబరేలీ, అమోథీ స్థానాల్లో ఎవరు ఎన్నికల బరిలోకి దిగనున్నారనే అశంపై స్పష్టత రానుంది.కాంగ్రెస్‌కు కంచుకోట

గాంధీ-నెహ్రూ కుటుంబంలోని సభ్యులు గత కొన్ని దశాబ్దాలుగా ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ రాయబరేలి నుంచి పార్లమెంట్ సభ్యులుగా ఉంటూ వస్తున్నారు.అభివృద్ధి కార్యక్రమాలతో ఈ ప్రాంతాలను తమ కంచుకోటగా మార్చుకున్నారు. అక్కడి ప్రజలతో బలమైన సంబంధాలను ఏర్పరచుకున్నారు.

## మోదీ సర్కార్ వెళ్లిపోయింది



ఢిల్లీ: భారతదేశంలో రెండు దశల ఎన్నికలు పూర్త య్యాయి. ఇంకా ఐదు దశల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇంకా ప్రధాన పార్టీల కీలక నేతలు ప్రచారం ముమ్మరం చేస్తున్నారు.ఈ తరుణంలో తమ పార్టీ మేనిఫెస్టోపై నిరంతరం విమర్శలు చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీపై కాంగ్రెస్ సీనియర్ నేత పీ చిదంబరం మండిపడ్డారు ప్రారంభంలో కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రధాని మోదీ పట్టించుకోలేదు.

ఏప్రిల్ 19న మొదటి దశ ఎన్నికలు పూర్తయిన తరువాత మేనిఫెస్టో మీద తీవ్రంగా విమర్శిస్తూ వస్తున్నారు. మొదటి దశ ఎన్నికల తర్వాత మేనిఫెస్టో కొత్త స్థాయిని సంతరించుకుందని చిదంబరం పేర్కొన్నారు.

## సూపర్-6.. సూపర్-10 పేరుతో 'కూటమి' మరో మోసం



గుంటూరు: మరోసారి కూటమి మోసం చేసే ప్రయత్నం చేస్తోందని మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. సూపర్-6, సూపర్-10 పేరుతో మరోసారి మోసానికి తెరలేపారన్నారు. శనివారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మాట్లాడుతూ, 2014లో చంద్రబాబు మాయమాటలు చెప్పారు.. ప్రజల్ని నమ్మించి టీడీపీ అధికారంలోకి వచ్చింది. 2019లో ఇచ్చిన హామీలను సీఎం జగన్ అమలు చేశారు. మరోసారి ఇచ్చిన హామీలను పక్కాగా అమలు చేస్తామన్నారు.

## దేశంలో ఉగ్రవాదం తుదముట్టించాలి మూడోసారి మోడీనే గెలిపించాలి పోరుబందర్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు

పోరుబందర్,ఏప్రిల్27 వరుసగా మూడోసారి నరేంద్ర మోదీని భారత ప్రధానిని చేయాలని దేశ ప్రజలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. శనివారం పోర్ బందరులో బీజేపీ అభ్యర్థి మనుశుక్ మాండవ్యాకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ అవకాశం ఇస్తే.. ఆయన దేశంలో నక్సలిజానికి, ఉగ్రవాదానికి చరమగీతం పాడతారన్నారు. అయితే కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని బీజేపీ రద్దు చేసిందని.. అయితే ఆ ఆర్టికల్ రద్దును కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారని అమిత్ షా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాశ్మీర్‌లో రక్త ప్రవాహం కోసమే రాహుల్ ఈ విధంగా వ్యవహరించారని అమిత్ షా ఆరోపించారు. గత అయిదేళ్లలో కాశ్మీర్‌లో ఒక్క రక్తపాత ఘటన కూడా చోటు చేసుకోలేదని అమిత్ షా ఈ సందర్భంగా ఉదాహరించారు. అలాగే దేశంలో ఉగ్రవాదం, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ పని చేస్తున్నారనీ వివరించారు. అలాగే ప్రదానిగా మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు దేశంలో ఎలా ఉంది, మోదీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ఓ సారి ఆలోచించాలని ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. ఇక భారత్‌లో పుల్వామా, యూరీ ఘటనలకు పాక్ దుశ్చర్యలకు పాల్పడితే.. భారత్ మాత్రం సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా ఆ దేశానికి జవాబు ఇచ్చిందని ఈ సందర్భంగా అమిత్ షా గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ పాలనలో భారత్ ఆర్థిక పరిస్థితి 11వ స్థానంలో ఉండేదని.. కానీ మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్ ఆర్థిక పరిస్థితి 5వ స్థానానికి ఎగబాకిందన్నారు. అదీ కూడా కేవలం 10 ఏళ్లలోనే అని అమిత్ షా గుర్తు చేశారు. ప్రధానిగా మోదీకి మరో అవకాశం ఇస్తే.. భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద శక్తిగా ఆవతరింప చేస్తారని.. అందుకు తాను గ్యారంటీ అని అమిత్ షా స్పష్టం చేశారు.

## దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు

(మొదటి పేజీ (తరువాయి)

వారికి రాజ్యాంగపరంగా దక్కాల్సిన హక్కులకు కూడా దిక్కులేని పరిస్థితి మీ పాలనలో ఎదురవుతోంది. నిధులు దారి మళ్లించి బ్జడెట్ పరంగా 'ఉప ప్రణాళిక'ని మంట గలిపారు. మీరొచ్చేదాకా కొనసాగుతున్న 28 పథకాలు, కార్యక్రమాలను నిర్దయగా, నిర్లక్ష్యంగా నిలిపివేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో దళితులు, ఆదివాసీలు, గిరిజనులపై దాడులు జరుగుతున్నా.. దాష్టీకాలు పెరుగుతున్నా పట్టనట్లే ఉన్నారు. వాటిని నివారించి వారిని కాపాడే నిర్దిష్ట చర్యలు లేవు. ప్రధానంగా వారికి రక్షణ లేదు. పైగా, ఇలా దాడులు దౌర్జన్యాలకు తెగబడుతున్న వారిలో ఎక్కువమంది మీ పార్టీకి చెందిన పెత్తందార్లు, మోతుబర్లు, రౌడీ మూకలే! ఉన్నారు.' అంటూ జగన్ పాలనా తీరుపై షర్మిల ధ్వజమెత్తారు.ఎక్కడ అవకాశం దొరికినా.. వేదికెక్కి ప్రసంగించినా 'నా ఎస్సీలు, నా ఎస్టీలు' అంటూనే వారిని వంచించారు.

మేలు చేయకపోగా కీడు చేస్తున్నారు. దళితులపై చేసిన దాష్టీకాలకు, నేడు కోర్టులో శిక్షపడ్డా ఆయనను అందలం ఎక్కించాలని సిగ్గు, సంస్కారం వదిలేసినా మీ నాయకత్వానికే చెల్లుతుంది. ఇప్పుడు కూడా మీ పార్టీలోని దళిత నాయకులు, ఏరుదాటి తెప్పతగలేసే మీ బరితెగించిన వాలకాన్ని తట్టుకోలేక ఎలా బయటకు వస్తున్నారో వేరే చెప్పాలా ముఖ్యమంత్రిగారు!' అంటూ జగన్ తీరుపై నిప్పులు చెరిగారు షర్మిల.

పేదలు పెత్తందార్లకు మధ్య క్లాస్ వార్' అంటూనే కడు పేదలైన ఎస్సీ ఎస్టీలు కోలుకోలేని విధంగా మీరు దెబ్బతీశారు. ఇంత అన్యాయమా? అన్ని విధాలా అన్యాయానికి గురవుతున్న ఎస్సీ ఎస్టీలకు సత్వరం విముక్తి కలిగించండి! 'కన్న తల్లే దయ్యమైతే తొట్టెల కట్టే స్థలం లేదన్న' సామెత చందంగా.. ప్రభుత్వమే పగబట్టినట్టుండటం.. దళిత గిరిజన వర్గాల వంచనకు నిలువెత్తు నిదర్శనం. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు జరిగిన అన్యాయానికి క్షమాపణలు కోరండి. ఇకపై ఏ వివక్షా లేకుండా, తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని మాటివ్వండి. వారి అభ్యున్నతికి అవసరమైన అన్ని చర్యల్ని తక్షణం చేపట్టండి. బాధ్యత కలిగిన రాజకీయ పక్షంగా కాంగ్రెస్ పార్టీ తరపున ఇదే మా డిమాండ్!' అని లేఖలో తనదైన శైలిలో జగన్‌పై విరుచుకుపడ్డారు.

## కోమటిరెడ్డి.. మాటలు జాగ్రత్త



కరీంనగర్: ఎన్నికల వేళ తెలంగాణలో రాజ కీయం హీటె క్కింది. బీఆర్ఎస్, కాం గ్రెస్ నేతల మధ్య మా టల యుద్ధం నడుస్తోంది. తాజాగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.హవాలా దందా కోమటిరెడ్డికే సాధ్యమని తీవ్ర ఆరోపణలు చేశారు.కాగా, పాడి కౌశిక్ రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడుతూ..'కోమటిరెడ్డి వద్ద 22 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారని నాకు ఫోన్ చేశారు. వారంతా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కానీ, నేను ఆయన మాటలు నమ్మలేదు. ఆయనన్ను మెంటల్ ఆసుపత్రిలో చేర్పించాలి. కేసీఆర్‌కు సైనికులుగా మేమంతా ఉన్నాము.

# ఐదేళ్ల పాలన చరిత్రలో నిలుస్తుంది

(మొదటి పేజీ (తరువాయి)

పవిత్రమైన గ్రంథం. గతంలో ఎన్నికలప్పుడు రంగు రంగుల హామీలతో ముందుకు వచ్చేవారు.

కానీ, మేం మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించాం. గత ఐదేళ్లలోనే మేనిఫెస్టోకు ప్రాధాన్యత వచ్చింది. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో, అధికారి దగ్గర మేనిఫెస్టో ఉంది. రాష్ట్రంలో ప్రతీ ఇంటికి మేనిఫెస్టోను పంపించాం. ఓ ప్రొగ్రెస్ కార్డు మాదిరి ఏం ఏం చేశామన్నది ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ వచ్చాం. ఈ 58 నెలల్లో పథకాల్ని డోర్ డెలివరీ చేశాం. ఏ నెలలో ఏ పథకాల్ని ఇస్తామో చెప్పి మరీ అమలు చేశామని అన్నారు. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశాం. 2014లోనూ నాకు బాగా గుర్తుంది. ఆనాడు కూడా చేయగలిగిందే చెప్పాం. అమలు చేసినా, చేయకున్నా.. చంద్రబాబులా హామీలు ఇచ్చేదామని చాలామంది నా




మంచి కోసమంటూ చెప్పారు. కానీ, నేను మాత్రం మోసపూరిత హామీల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా. చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పా. 2019లో చేయగలిగిందే చెప్పా. చెప్పిందంతా చేసి చూపించి ప్రజలకు దగ్గరకు ఒక హీరోగా వెళ్తున్నా. ఇదీ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా. ప్రజలు ఈ తేడా గమనించాలి. నాయకుడిని నమ్మి ప్రజలు ఓటేస్తారు. లీడర్‌షిప్ అంటే చెప్పిన ప్రతీ మాట అమలు చేస్తూ ముందుకు వెళ్లడమేనని అన్నారు. నా పాదయాత్రలో ఎన్నో కష్టాలు చూశాం. చదివించా లని ఉన్నా.. చదివించలేని తల్లుల పరిస్థితిని కళ్లారా చూశా. నేను చూసిన పరిస్థితులకు పరిష్కారం కోసం ఈ 58 నెలల పాలనతో పని చేశా. పేదలకు సంక్షేమం అందించాం. అర్హులను జల్లెడ పట్టి మరీ వెతికి సంక్షేమం అందించాం. ఎమ్మెల్యేలు గడప గడపకు వెళ్లడమూ ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రజలు నమ్మి ఓటేస్తే కనీసం ఒక్క హామీ అయినా చంద్రబాబు నాయుడు అమలు చేశారా?. ముఖ్యమైన హామీలతో చంద్రబాబు సంతకం పెట్టి గతంలో ఇదే కూటమి ప్రజలను మోసం చేసింది. రుణమాఫీ, డ్వాక్రా రుణాల పేరుతోనూ చంద్రబాబు మోసం చేశారు. సాధ్యంకాని హామీలిచ్చి చంద్రబాబు చేసింది మోసం కాదా? విశ్వసనీయత లేనప్పుడు రాజకీయాలు చేయడం ఎందుకు?. రాజకీయ నాయకుడంటే.. తాను చనిపోయాక ప్రతీ ఇంట్లో తన ఫొటో, పేదవాడి గుండెల్లో మనం ఉండాలనే తాపత్రయం ఉండాలని అన్నారు.

# వైఎస్ఆర్ ప్రభుత్వంతోనే మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం ఇవ్వండి.

## -వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పారవి చంద్ర కిషోర్ రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 27: అభివృద్ధి, సంక్షేమ పాలన వైసిపితోనే సాధ్యమని నంద్యాల నియోజక వర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషార్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన 26,27దేవనగర్, శ్యామ్ నగర్ వార్డు లలో వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో వైసిపికి అండగా నిలవాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చిన పథకాలన్నీ 99 శాతం అమలు చేశారని అన్నారు. అమ్మఒడి పథకంతో పేదలు తమ పిల్లలను చక్కగా చదివించు కుంటున్నారని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ఏటా రూ.13,500 అందించి ఆదుకుంటు న్నారని అన్నారు. వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూతతో మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించారని అన్నారు. నవరత్నాల పథకాలతో పేద, మధ్యతరగతి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. చంద్రబాబునాయుడు అధికార దాహంతో జనసేన, బిజెపితో పొత్తు పెట్టుకున్నా రని అన్నారు. సిఎం జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలను చేస్తున్నారని అన్నారు. సంక్షేమ పాలన కోసం మరోమారు వైసిపిని ఆదరించి మరలా జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుక వాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపీ అభ్యర్థిగా పోచ బ్రహ్మానంద రెడ్డి ని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 26 వార్డు మేస చంద్ర శేఖర్ వార్డు కౌన్సిలర్,దిలీప్ కుమార్ మాజీ కౌన్సిలర్,మద్దిలేటి, ముర్తుజా,మాభాషా ,ఇస్మాయిల్, షాలి,అశోక్,దాదా, మునిస్వామి, శిఖామణి,రమేష్, ప్రభుదాసు,రామంజి, భాష,ఖజ మోద్దీన్,దేవనగర్ భాష, కత్తి,కరీం ,బొమ్మదాసు గుర్రాల రవి,అనిల్,నరసింహ, మాజీ కౌన్సిలర్ దిలీప్ కుమార్, జి అశోక్ కుమార్, బోయ పరమేష్, బోయ రమేష్, వలి, భాష ,కార్తీక్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు శోభారాణి వార్డ్ ఇంచార్జ భాష, మోయిన్ ఇమ్మానియేల్, మట్టయ్య, కారు రవి, కిరణ్, శాంతయ్య శ్రీను, ఈశ్వర్, కరిముల్లా, ఇర్ఫాన్, వైసీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కూటమికి అధికారం... మన భవిష్యత్తు కు బంగారం

-వైకాపా పాలన దోపిడీ... దౌర్జన్యం.


-కాటన్ మర్చంట్ నాయకులు టిడిపిలో చేరిక.

-వైకాపా నుంచి టీడీపీలోకి భారీ చేరికలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 27: మన భవిష్యత్తు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బంగారు బాట కావాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమిని అధికారంలోకి తీసుకురావాలని నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. స్థానిక పద్మావతి నగర్ నందు కాటన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నేరవాటి నందబాబు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసి రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్ కుమార్, 12 వార్డు కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్ , మాజీ కౌన్సిలర్ నాగరాజు తదితరులు హాజరయ్యారు. అనంతరం కాటన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నేరవాటి నందబాబు, వారి కుమారుడు రోహిత్ లతోపాటు 50 మంది టిడిపిలో చేరారు. వారికి పార్టీ కండువా వేసి టిడిపిలోకి ఆహ్వానించిన ఫరూక్, బైరెడ్డి .ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలకు జరిగిన మేలు ఏమిలేదన్నారు. దోచుకో... దాచుకో నినాదంతో జగన్ పాలన కొనసాగిందని మండిపడ్డారు. ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సంక్షేమ పాలన అందిస్తామన్నారు. సుందరీకరణను అభివృద్ధి అని భ్రమకల్పించిన శిల్పా కుటుంబానికి కళ్లు తెరిపించేలా తాము అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామన్నారు. నంద్యాల ఎమ్మెల్యే నిధులను సక్రమంగా వినియోగించకపోగా నగర పాలక సంస్థ సాధారణ నిధులతో మన నంద్యాల నగరంలో అనాలోచిత పనులు చేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడంతో పాటు ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసారని ఆరోపించారు. టీడీపీ హయాంలో మంచి పాలన జరిగిందన్నారు. కూటమి అధికారంలోకి వస్తేనే ప్రతి వర్గానికి మేలు జరుగుతుందన్నారు. జగన్ మూసేసిన అన్న క్యాంటీన్లను తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మళ్లీ తెరచి పేదలకు అంకితం చేస్తామన్నారు. నాసిరకం మద్యంతో అనేక కుటుంబాలను రోడ్డున పడేసారని ఆరోపించారు. నంద్యాల నగరాన్ని తెలుగుదేశం పార్టీ ఏనాడో అభివృద్ధి చేసిందని, వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత చేసిందేమీ లేదన్నారు. ప్రజా ప్రతినిధిగా ఉండి నంద్యాల నగరానికి ఏమీ చేయలేని వ్యక్తులు కూడా ఈరోజు నా గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తనపై పసలేని వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. బీసీ కులాలను విడదీసి ఏర్పాటు చేసిన బీసీ కార్పొరేషన్ల ద్వారా ఏ ఒక్క బీసీకి మేలు జరగలేదన్నారు. అసలు ఆ కార్పొరేషన్లు ఎందుకు పెట్టారో అర్థం కాలేదన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చింది మొదలు ప్రజా వేదిక కూల్చివేతతో ప్రారంభించి విధ్వంసం పాలనకు తెరలేపిందన్నారు. అధిక ధరలు, పన్నులతో పేద ప్రజలపై అధిక భారాలు మోపారని మండిపడ్డారు. వైకాపా పాలనలో పెరిగిపోయిన బ్లేడ్ బ్యాచ్... గంజాయి బ్యాచ్ల కారణంగా రాత్రి 7 గంటలకే బయట తిరగలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. నంద్యాల పట్ల తమకు పూర్తి అవగాహన ఉందని, తాము అధికారంలోకి వచ్చిన తరువాత టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతామన్నారు. చంద్రబాబు పాలనలో ప్రతి ఒక్కరికీ మేలు జరిగిందని, అటువంటి మంచి పాలన కావాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఓట్లు వేసి తనను (ఎన్ఎండి ఫరూక్ ) ఎమ్మెల్యేగా, ఎంపీగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి గారికి ఓట్లు వేసి గెలుపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు ,బలిజ సంఘీయులు ,కాటన్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 26: రాష్ట్రంలో సంక్షేమ పాలన కావాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వైసీపీ అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి సతీమణి నాగిని రవి సింగారెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. శుక్రవారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు లో వార్డు కౌన్సిలర్ కాల్వ సరస్వతి వార్డు ఇన్చార్జి కాల్వ నాగరాజు వైసిపి నాయకులు టైలర్ శివ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాల నియోజకవర్గంలో తెలుగుదేశం నాయకులు మాటలకే పరిమితమయ్యారని 2014 ఎలక్షన్లో చెప్పిన హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చలేకపో యారని 2019 ఎలక్షన్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చడంతో ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభంజనం సృష్టిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుంద న్నారు. తెలుగుదేశం నాయకులు ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేని పరిస్థితుల్లో ల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వచ్చినప్పటి నుండి నంద్యాల నియోజకవర్గం సంక్షేమ అభివృద్ధి పరుగులు పెట్టిందని చెప్పిన ప్రతి ఒక్క హామీని ప్రజలకు అందించామన్నారు అలాగే తమ నిధులతో శిల్ప సేవా సమితి ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ చిన్న వ్యాపారస్తులకు రుణాలను అందజేసి వారి జీవితాలలో నింపామ న్నారు తెలుగుదేశం నాయకులు ఏ ఒక్క పేదవారికి ఒక్క రూపాయి కూడా సేవా కార్యక్రమాలు చేయలేదని ఎలక్షన్ల సమయంలో మాత్రమే ప్రజలు గుర్తుకొస్తారని ఇటువంటి వారిని నమ్మాల్సిన పని లేదన్నారు ప్రజలకు మంచి చేస్తున్న వారికి సహాయ సహకారాలు అందించి వచ్చే ఎన్నికలలో వైసిపి అభ్యర్థులుగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి పోటీ చేయుచున్నారని వారికి మీ అమూల్యమైన రెండు ఓట్లను వేసి గెలిపించాలని కోరారు.

# వైసీపీ ప్రభుత్వం లోనే నంద్యాల అభివృద్ధి.



## - వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 27: నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డు 27 వార్డ్ లో నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి దాదాబ్రదర్స్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఆప్యాయతతో ఆహ్వానించిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. గత ప్రభుత్వం టీడీపీ వారు ప్రతి ఎన్నికల్లో కొత్త హామీలతో సిద్ధమవుతారు%ొ%ఆ హామీలు చూస్తేనే అర్థం అవుతుంది అవి అసాధ్యమని. అందుకని టీడీపీ వారు చెప్పే అసత్యపు మాటలు, హామీలు నమ్మకండి. అలాగే వైఎస్ఆర్సిపి వ్యవస్థాపకుడు మరియు ముఖ్యమంత్రి అయినా జగన్మోహన్ రెడ్డి తో ఢీకొనలేక టీడీపీ పార్టీ బిజెపి జనసేనతో పొత్తు ఎన్ని పార్టీలతో పొత్తు పెట్టుకున్న జెండాలు జతకట్టడం మీఅలవాటు కానీ పార్టీలకు సంబంధం లేకుండా ప్రజలకు సేవ చేయడంలో జగనన్నను మించిన నాయకుడు లేడు అన్నారు. మంచి జరగాలన్నా..సంక్షేమం సమయానికి అందాలన్నా..రాష్ట్రం ప్రశాంతంగా వెలగాలన్నా%అది వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం తోనే సాధ్య పడుతుంది.

# 6 వార్డు లో ఎన్నికల ప్రచారం చేసిన వైసిపి అభ్యర్థి శిల్పా రవిరెడ్డి సోదరి శిల్పా రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 27:
“జగన్ మోహన్ రెడ్డి ప్రజల శ్రేయస్సు కోసం అందించిన సంక్షేమ పథకాలే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి బాటలవుతాయని శిల్పారెడ్డి తెలిపారు. శనివారం నంద్యాల పట్టణంలోని ఆరో వార్డు కౌన్సిలర్ భీముని పల్లె పురంధర్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పారవి రెడ్డి సోదరి శిల్పారెడ్డి ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..”పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అలాగే తన అన్న శిల్పా రవి రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్న శిల్పా రెడ్డి “గత ఐదు ఏళ్ళుగా తన అన్న శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి చేసిన సేవలను స్థానికులకు వివరించిన శిల్పా రెడ్డి”“కరోనా కష్టకాలంలో తన అన్న శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నంద్యాల ప్రజలకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేసిన శిల్పా రెడ్డి“నంద్యాల నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా తన అన్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన శిల్పా రెడ్డి. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పురంధర్ కుమార్, భీమనపల్లి వెంకటసుబ్బయ్య ఎక్స్ కౌన్సిలర్,గన్ని ఆమీర్ భాష, ఆఫీస్ అబ్దుల్ రహీం, ఆఫీస్ మహమ్మద్ అలీ, ఆఫీస్ అబ్దుల్ కలాం, షేక్ అమీర్, ఆకుల రవి, ఈశ్వరయ్య గౌడ్, వెంకటేశ్వర్లు, మరియమ్మ, గురుప్రసాద్, చంద్ర, షేక్ రహీం ముని, అశోక్, సుబ్బారావు, ఆంజనేయులు, రామకృష్ణారెడ్డి, నారాయణ,శ్రావణి,లిల్లి,బీబీ,మున్ని,వంట లక్ష్మి వార్డు వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బైరెడ్డి శబరి సమక్షంలో టీడీపీ లో చేరిన నూనెపల్లి వాసులు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 27:నంద్యాల నూనెపల్లి కు సంబంధించిన పెరుమళ్ళ శ్రీనివాసులు, ప్రతాప్, బొల్లిపల్లి వెంకట రమణ, నరసింహ, రేణు కుమార్, కందుల కుమార్, అంకయ్య, రఫీ లు శనివారం నంద్యాల టీడీపీ ఎంపి అభ్యర్థి డా. శబరి ఎన్నికల కార్యాలయంలో బైరెడ్డి శబరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బైరెడ్డి శబరి మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందని,
జగన్ పాలనకు విముక్తి పలికే రోజులు కేవలం రెండు వారాలేనన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంచి పాలన ప్రజలకు అందుతుందన్న ధీమా ఆమె వ్యక్తం చేశారు. టీడీపీ కండువాలు వేసి బైరెడ్డి శబరి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికీ సముచిత స్థానం కల్పిస్తామన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ఆమె పిలుపు నిచ్చారు.

# నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శిగా షేక్ వహీదా.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 28:రాష్ట్రంలో నీచ రాజకీ యాలను తరిమికొట్టేం దుకే యువత రాజకీయాల్లోకి రా వాల న్న చంద్రబాబు నాయు డు పిలుపుమేరకు విజన్ కలిగిన నాయకుడు రాష్ట్ర అభివృద్ధికి కారకుడు రాజనీతిజ్ఞుడు చంద్రబాబు నాయుడు,యువ నాయకుడు లోకేష్, ఎన్ఎండి ఫరూక్, యువ నాయకురాలు బైరెడ్డి శబరిలను ఆదర్శంగా తీసుకొని నీతి నిజాయితీ స్వచ్ఛమైన రాజకీయాలు చేయాలన్న నిర్ణయం మేరకు తెలుగుదేశం పార్టీలోకి సుమారు 200 మంది కుటుంబలతో రాజకీయ రంగ ప్రవేశం చేసి నేడు నంద్యాల నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శిగా ఎన్ఎండీ ఫరూక్ ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా షేక్ వహీదా మాట్లాడుతూ రాష్ట్ర తెలుగు దేశం పార్టీ నాయకులు నంద్యాల
జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు నా పై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతలను అంతర్కర్ణ శుద్ధితో మహిళ లోకాన్ని చైతన్యం చేస్తూ తెలుగుదేశం పార్టీ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి తెలుగుదేశం పార్టీ ఘన విజయానికి తన వంతు కృషి చేస్తానని షేక్ వహీదా అన్నారు. చేసి భారీ మెజార్టీతో ఘన విజయంతో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడికి నంద్యాల నియోజకవర్గం నుండి మొట్టమొదటి బహుమతిని అందజేస్తామని నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మహిళ ప్రధాన కార్యదర్శి షేక్ వహీదా అన్నారు.

# నంద్యాల అభివృద్ధి చేయడంలో ఘోరంగా విఫలమైన వైసిపి.

### -నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 27:
ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు నంద్యాల టౌన్ 11 వార్డు చాంద్ బాడాలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది 11 వార్డు టిడిపి ఇంచార్జ్ కట్టెల అఫ్జల్ భాష , మాజీ కౌన్సిలర్ హనీఫ్, తిరువీధి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నూర్ భాషా దూదేకుల సంఘం మాజీ చైర్మన్ డాక్టర్ బాబాన్ పాల్గొని ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ.. ఆడబిడ్డల్ని మహాశక్తిగా రూపొందిచేందుకు మహాశక్తి పథకం ద్వారా ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం,18- నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500,ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం పథకం ద్వారా ఏడాదికి రూ.15 వేలు, యువగళం ద్వారా యువతకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి మరియు 20 లక్షల ఉద్యోగాల భర్తీ,రైతులకు ఏడాదికి రూ. 20 వేలు,బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం,కుళాయి ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు,పూర్ టు రిచ్ తో పేదల్ని ధనికులు గా చేసేందుకు చంద్రబాబు తీసుకు వచ్చిన మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. నాడు తెలుగుదేశంపార్టీ హాయంలో రోడ్లు , కాలువలు , మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2024 ఎన్నికల్లో తెదేపా అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం మరో 20 ఏళ్లు వెనక్కి వెళ్ళిందని,రోడ్ల పరిస్థితి చెప్పనక్కర్లేదని ఎక్కడ తట్టెడు మట్టివేసిన పాపాన పోలేదని కనీసం గుంతలు పూడ్చే పరిస్థితి కూడా లేదన్నారు. అధికారంలోకి రాకముందు పేదలను ఆదుకుంటామని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బాదుడే బాదుడు అంటూ అన్ని వర్గాల ప్రజలపై ఆర్థిక భారం మోపారన్నారు. రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం సృష్టించారన్నారు, యువతకు ఉపాధిలేక ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నారని అన్నారు. వైకాపా అధికారం చేపట్టిన నాటినుంచి ఎస్సీ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, టిడిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు రద్దుచేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. నాడు అభివృద్ధి సంక్షేమం రెండింటిని సమన్వయ పరచుకుంటూ పరిపాలన సాగించిన పరి పాలనాదక్షులు చంద్రబాబు ముఖ్యమంత్రిని చేయాలని తెలిపారు. వైకాపా వైఫల్యాలను ప్రతీ కార్యకర్త ఇంటింటికి చేరవేసి నవ్యాంధ్రప్రదేశ్ పునర్నించుకోవడం కోసం నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అలాగే నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్ ని నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరి కి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మన్సూర్ , తిరువీదు మణికంత , మదర్ , మహబూబ్ బాషా , హుస్సేన్ బాషా , బుజ్జులు జనసేన నాయకులు సుధాకర్ , రవి , షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## 4వ వార్డు టీడీపీకి చెందిన వారు వైసీపీలో చేరిక.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 27:నంద్యాల పట్టణం 4వ వార్డు పాన్ పట్టి టీడీపీ చెందిన వారు వార్డు కౌన్సిలర్ తబ్రేజ్ ఆద్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, మాజీ ఏపీపీఎస్సి మెంబర్ డా.నౌమాన్ సమక్ష్యంలో వైసీపీలో చేరారు. వీరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిల విజయానికి కృషిచేయాలని కోరారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమం, అభివృద్ధిని చూసి ఆకర్షితులైన ప్రతి ఒక్కరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. నంద్యాలలో యువకుడైన ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి తన శక్తి వంచన లేకుండా నంద్యాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, అలాగే స్వత నిధులతో సేవాకార్యక్రమాలను నిరంతరాయంగా చేస్తూ ప్రజల అభిమానాన్ని పొందుకున్నారన్నారు. ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషిచేస్తున్న వైఎస్సార్ కాంగ్రేస్ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డిని, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు వైఎస్సార్సీపీ కౌన్సిలర్స్ తబ్రేజ్, తమిమ్ ,పార్టీలో చేరిన వారు ఖాన్, ఈలియాస్, సలాం హుస్సేన్ మహమ్మద్ హుస్సేన్ , ఇంతియాజ్, దాదాభాష సికిందర్,ఆఫీజ్,ఉ సలేహా, జుబేర్, అనీఫ్ , కలాం , అక్తర్, సలీం,సమీర్, రెహమాన్, రాహుల్, కాజా, ఇమ్రాన్, హుస్సేన్,సలాం మరియు వారి కుటుంబ సభ్యులు.

# ఆడబిడ్డగా ఆదరించి గెలిపించండి.

### - నంద్యాల జిల్లా అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తాం.

### - నంద్యాల ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 27:
నంద్యాల తెలుగుదేశం పార్టీ లోక్ సభ అభ్యర్థిగా తాను, టీడీపీ అసెంబ్లీ అభ్యర్థిగా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ లు పోటీ చేస్తున్నామని, ఆడబిడ్డగా ఆదరించి ఎంపి గా గెలిపించాలని నంద్యాల టీడీపీ ఎంపి అభ్యర్థి డా. బైరెడ్డి శబరి కోరారు.శనివారం నంద్యాల పద్మావతీ నగర్ లో కాటన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నెరవాటి నందబాబు ఆత్మీయసమావేశం నిర్వహించారు.ఈ ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా టీడీపీ ఎం పి అభ్యర్థి డా. బైరెడ్డి శబరి, టీడీపీ నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ ఎండి ఫరూక్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా బైరెడ్డి శబరి మాట్లాడుతూ రాజకీయ కుటుంబాలనుంచే నేను, ఫరూక్ లు వచ్చామని, రాజకీయ వ్యాపారం కాకుండా మా రెండు కుటుంబాలు ప్రజాసేవ చేస్తున్నాయని, మా నాన్న బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి రాయలసీమ అభివృద్ధికి అలుపెరుగనిపోరాటం చేస్తున్నారని వివరించారు. తాను వైద్య విద్య పూర్తి చేసి కర్నూలులో డయాగ్నటిక్ సెంటర్ ప్రారంభించి వేల రూపాయల విలువగల వైద్య పరీక్షలు నిరుపేదలకు ఉచితంగా అందించానని, గిరిజన గూడెంలలో, దళిత కాలనీలలో మెగా ఉచిత వైధ్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన మందులు కూడా పంపిణీ చేశామన్నారు. రాష్ట్ర బీజేవైఎం కార్యదర్శిగా,నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షురాలుగా పనిచేశానని, జిల్లాపై పూర్తి అవగాహన కలిగి ఉన్నానని, తననుఎంపి గా గెలిపిస్తే నంద్యాల పార్లమెంట్ పరిధిలో ని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి కృషి చేస్తానని బైరెడ్డి శబరి అన్నారు.అనంతరం నెరవాటి నందబాబు బంధువులు, మిత్రులు ఎన్ఎండి ఫరూక్, బైరెడ్డి శబరి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్ లు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో జాగ్రత్త చర్యలు చేపట్టండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 27:సార్వత్రిక ఎన్నికలు - 2024 కోసం ఏర్పాటు చేసుకున్న స్ట్రాంగ్ రూమ్ లు, ఓట్ల లెక్కింపు, రిసెప్షన్ కేంద్రాల్లో జాగ్రత్తగా, పటిష్టంగా ఏర్పాట్లు చేపట్టాలని నంద్యాల పార్లమెంట్ నియోజక వర్గం, శ్రీశైలం, నందికొట్కూరు, పాణ్యం, డోన్ అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్, ఆళ్లగడ్డ, నంద్యాల, బనగానపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు అన్నవి దినేష్ కుమార్, పోలీస్ అబ్జర్వర్ హిమాన్సు శంకర్ త్రివేదిలు కలెక్టర్, ఎస్పీలను సూచించారు.శనివారం ఆర్ జి ఎం కాలేజీ, శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీ, శాంతిరాం ఫార్మసీ కాలేజీలలో నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలను జిల్లా కలెక్టర్ డా. కె. శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు.

# వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డికి ఘనస్వాగతం పలికిన భీమవరం గ్రామ ప్రజలు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 27:
నంద్యాల అభివృద్ధి అంటే శిల్పా రవిరెడ్డి... అభివృద్ధి అంటే శిల్పా రవి ముందు శిల్పా రవి తర్వాత అని చెప్పుకొనే మంచి రోజులు వచ్చాయి... వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిరెడ్డి
రాష్ట్రపతి, ప్రధాన మంత్రులను, మంత్రులను ఎంతో పేరు ప్రతిష్టలు కలిగిన దేశనాయకులను, రాజీకీయ ఉద్దండులను అందించిన ఘన చరిత్ర మన నంద్యాలకు ఉంది. ఎందరో మహానుభావులు, రాజకీయ నాయకులు వచ్చారు వెళ్లారు అయితే గత 25 సంవత్సరాలలో నంద్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి నవనందుల నిలయం నంద్యాలను శిల్పా కుటుంబం హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం, సేవాకార్యక్రమాల గురించి శిల్పా కుటుంబం ముందు శిల్పా కుటుంబం తర్వాత అని చెప్పుకొనే మంచి రోజులు వచ్చాయని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మాకు చరిత్ర ఉందని చెప్పుకొనే నాయకులు కేవలం అధికారం అనుభవించారే తప్ప నంద్యాలకు చేసిన అభివృద్ధి మాత్రం శూన్యం అని, శిల్పా రవిరెడ్డి అధికారం చేపట్టిన తర్వాత నంద్యాలలో అభివృద్ధి సంక్షేమ చేపడుతూ నంద్యాలను ప్రగతి పథంలో నడిపిస్తున్నానని ధైర్యంగా, గర్వంగా చెబుతున్నామని, రానున్న ఎన్నికల్లో మరో అవకాశం కల్పించాలని నంద్యాలను మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు శిల్పా రవిరెడ్డి. నంద్యాల మండలం భీమవరం గ్రామంలో శనివారం వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరికి అడుగడుగునా ప్రజలు పూలమాలలతో, హారతులతో ఘన స్వాగతం పలికారు. శిల్పా రవన్న జై, జగనన్నకు జై..జై నినాదాలతో హోరెత్తించారు కార్యకర్తలు, అభిమానులు. గ్రామంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. అలాగే నంద్యాల నియోజకవర్గంలో తాను అధికారంలో ఉన్న 5 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి వివరించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇషాక్ భాషా మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, గ్రామ వైసిపి నాయకులు గోపవరం సుధాకర్ రెడ్డి, ఎంపీటీసీ రఘురాంరెడ్డి , గోపవరం వంశీధర్ రెడ్డి, బలరామ సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి, గ్రామ వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సంక్షేమంతో కూడిన అభివృద్ధి చంద్రబాబు కే సాధ్యం.

### -గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామం లో ఎన్నికల ప్రచారం.

### -నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి.



ఆంధ్ర ప్రగతి గోస్పాడు ఏప్రిల్ 27:
ధరలు పెంచి దోచుకుని పేదలకు సంక్షేమ పథకాలను అమలుజేయడం కాదని, పేదల సంక్షేమంతో కూడిన అభివృద్ధి చంద్రబాబు నాయుడు కే సాధ్యమని, పేదలు అన్ని విధాలుగా ఆర్థికంగా ఎదగటమే ఎన్డీఏ మహాకూటమి లక్ష్యమని నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. ఈ సందర్భంగా గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామంలో మాజీ సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి , సదా శివానందరెడ్డి , పంజగల చంద్రశేఖర్ , నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి అధ్యక్షతన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లెల్ల వైసిపి నాయకులు చిన్న నరసింహారెడ్డి , నాగేశ్వర్ రెడ్డి , వెంగళ రెడ్డి , చంద్రశేఖర్ రెడ్డి , రామ సుబ్బారెడ్డి , మద్దిలేటి , శేషారెడ్డి లతోపాటు 30 మంది వైసీపీని వీడి మాజీ మంత్రివర్యులు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి సమక్షంలో టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో మహాకూటమి విజయం సాధిస్తుందన్నారు. అందరికీ మంచి రోజులు వస్తాయన్నారు. అభివృద్ధితో కూడిన సంక్షేమం వల్ల పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. నంద్యాల నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో చెరువులను అభివృద్ధి చేసి నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు . నంద్యాల ప్రాంతంపై సీఎం జగన్మోహన్ రెడ్డి కి ఎందుకింత కక్ష కట్టారని ప్రశ్నించారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి నిధులు సరిగ్గా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గణనీయంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. బటన్ నొక్కుతున్నా ఎన్నో పథకాల సొమ్ము పేదల ఖాతాల్లో జమ కావడం లేదన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులకు వైసీపీ ప్రభుత్వంలో విలువ లేదన్నారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు గారు విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు . వాలంటీర్లకు రూ.10 వేలు, పింఛన్లు రూ4,000లు, దివ్యాంగులకు పెన్షన్ రూ.6000లు, రాష్ట్రంలో మహిళలకు నెలకు రూ.1500లు, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం
నిరుద్యోగులకు నెలకు రూ.3000ల నిరుద్యోగ భృతి, తల్లికి వందనం- ఒకో బిడ్డకు రూ.15000లు, ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, రైతులకు ఏటా రూ.20 వేలు, ఉద్యోగాలు కల్పన,
మెగా డీఎస్సీ తదితర పథకాల గు రించి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన , బిజెపి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY VARADALA MAHESH PRINTED AT DHARSHINI PRINTERS Door NO 17-2-1/1, D.M. PALLI,WARD 32 VILLAGE, BAPATLA WEST U VILLAGE, BAPATLA MANDAL BAPATLA 522101 GUNTUR DISTRICT ANDHRA PRADESH PUBLISHED AT Door NO 17-2-1/1, DAGGUMALLI VARI PALEM, BAPATLA POST and MANDAL, GUNTUR DISTRICT 522101. ANDHRA PRADESH EDITOR VARADALA MAHESH RNI Reg No APTEL/2022/85794 CELL 9966829276 Mail ID vignanavilekari@gmail.com